# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 29.08.2025 | 24 క్యారెట్లు 10,260.00 | కిలో వెండి 1,30,000 | 25 °C | సంపుటి:3 | సంచిక:241

www.vishalabharati.com




## వరద కలిపిన బంధం

- రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు
- సిరిసిల్లకు ముంచేసిన వరదలు
- దీంతో ప్రజలు నానా అవస్థలు
- ఎంపీ బండి సంజయ్ పర్యటించారు
- ఆర్మీ హెలికాప్టర్లతో సహాయక చర్యలు
- ఎమ్మెల్యే కేటీఆర్ పరిశీలించారు
- ఇద్దరు కొంతసేపు మాట్లాడుకున్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాజకీయాల్లో వారిద్దరూ ఎప్పుటూ ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకుంటూ ఉంటారు. తీవ్ర ఆరోపణలు చేసుకుంటూ ఉంటారు. వారిద్దరూ ఎదురుపడితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడం కష్టమని అనుకుంటూ ఉంటారు. కానీ అలాంటివేమీ ఉండవని.. వారి మధ్య నవ్వుల, పువ్వులు పూస్తాయని తాజాగా జరిగిన ఘటనతో వెల్లడి అయింది.

2లో



## మళ్లీ సభకు వస్తారా..?

**కోదండరామ్ విషయంలో సంచలన నిర్ణయం**

- మరోసారి పెద్దల సభకు పంపించనున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ప్రకటించారు
- రేవంత్ రెడ్డి ప్రకటనపై ఆసక్తికర చర్చ
- బీఆర్ఎస్ నేతలు కుట్రల పదవికి గండం
- అలీఖాన్‌ను కూడా ఎమ్మెల్సీని చేస్తారనే చర్చ
- నేతలపై సుప్రీంకోర్టు వేటు వేసింది
- దీనికి సంబంధించిన తీర్పు రాబోతోంది

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఎమ్మెల్సీ కోదండరామ్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మాజీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరోసారి పెద్దల సభకు పంపిస్తున్నట్లు

మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. గురువారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆయన బయలుదేరి, వరద ప్రభావిత ప్రాంతాలను హెలికాప్టర్ నుంచి పర్యవేక్షించారు. పెద్దపల్లి, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీగా దెబ్బతిన్న ప్రాంతాలను సీఎం పరిశీలించారు. ఆయన వెంట ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు. ఏరియల్ సర్వేలో నదులు, వాగులు పొంగిపొర్లడం, లోతట్టు గ్రామాలు జలమయం కావడం, పంట పొలాలకు తీవ్ర నష్టం, దెబ్బతిన్న రోడ్లను సీఎం స్వయంగా చూశారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి, అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే

### తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వదరలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే
- ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించారు
  భారీగా దెబ్బతిన్న ప్రాంతాలు పరిశీలన
- దెబ్బతిన్న రోడ్లను స్వయంగా చూశారు
- అధికారులతో సమీక్ష నిర్వహించారు
- ఒక్క ప్రాణం కూడా పోకుండా జాగ్రత్తలు
- - తెలంగాణ తొలి ప్రాజెక్టు పోచారం ప్రాజెక్టు

2 లో






## తూచ్ నేనెవరికీ చెప్పలే..!

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య విబేధాలు
- చీఫ్ మోహన్ భగవత్ స్పందించారు
- బీజేపీ తరపున మా నిర్ణయాలు లేవు
- ఇదంతా ప్రతిపక్షాల ప్రకారం
- కేంద్రంతో విబేధాలు లేవని స్పష్టం
- కేంద్రం, రాష్ట్రాలతో మంచి సమన్వయం
- సంఘ్ ఎలా చెబితే అలా నడుచుకుంటా

విశాలభారతి, నేషనల్: 75 ఏళ్ల వయో పరిమితి, బీజేపీ, ఆ పార్టీ సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మధ్య విబేధాలు కొనసాగుతున్నట్లు జరుగుతోన్న ప్రచారంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పందించారు. బీజేపీ తరఫున ఆర్ఎస్ఎస్ నిర్ణయాలు తీసుకుంటుందనే ప్రతిపక్షాలు ప్రచారం నిజం కాదని అన్నారు. అంతేకాదు, కేంద్రంతో చిన్నచిన్న అంశాలు తప్ప పెద్దగా ఎటువంటి విబేధాలు లేవని స్పష్టం

... మిగతా 2 లో



## వందేళ్ల పోచారం ఉక్కు గోడ

విశాలభారతి, స్టేట్ బ్యూరో: కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండలంలోని పోచారం ప్రాజెక్టు వరదను తట్టుకుని నిలబడింది. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. ఈ క్రమంలోనే పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. ఈ క్రమంలోనే పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు పూర్తిగా నిండిపోవడం, వరద నియంత్రణ సాధ్యం కాకపోవడంతో ఆందోళన నెలకొంది. అన్ని గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినప్పటికీ... పూర్తి స్థాయి నీటిమట్టానికి 8 అడుగుల ఎత్తులో వరద నీరు ప్రవహించింది. డిశ్చార్జ్ కెపాసిటీ 75 వేల క్యూసెక్కులు కాగా... నిన్నటి రోజున 1.5 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు

మిగతా 2 లో

- ప్రాజెక్టు వరదను తట్టుకుని నిలబడింది
- ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయింది
- ఎడతెరిపి లేకుండా భారీ వర్షం
- ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి చేరింది
- 1.5 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు
- ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం
- పోచారం భారీ వరద ప్రవాహాన్ని తట్టుకుంది
- తెలంగాణ తొలి ప్రాజెక్టు పోచారం ప్రాజెక్టు



## నీట మునిగిన కరీంనగర్, మెదక్ జిల్లాలు

- కరీంనగర్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు
- ఎక్కడ చూసిన వరద నీరు కనిపిస్తోంది
- మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం
  హెచ్చరికలు జారీ చేసిన అధికారులు
- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్
- విద్యా సంస్థలకు హాలిడే ప్రకటించారు
- సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఉమ్మడి కరీంనగర్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. ఎక్కడ చూసిన వరద నీరు కనిపిస్తోంది. వాగులు వంకలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అందుకే కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ముందస్తు జాగ్రత్తా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు హాలిడే ప్రకటించారు అధికారులు. అవసరం అయితే తప్ప ప్రజలు ఎవరూ బయటకు రావద్దని

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
29.08.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily





# వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే

- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వరదలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే
- ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించారు
- భారీగా దెబ్బతిన్న ప్రాంతాలు పరిశీలన
- దెబ్బతిన్న రోడ్లను స్వయంగా చూశారు
- అధికారులతో సమీక్ష నిర్వహించారు
- ఒక్క ప్రాణం కూడా పోకుండా జాగ్రత్తలు
- తెలంగాణ తొలి ప్రాజెక్టు పోచారం ప్రాజెక్టు



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు నన్ను కలచివేశాయి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఒక్క ప్రాణం కూడా పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నిత్యావసరాలు, ఆహారం, మందులు అందేలా చూడాలని ఆదేశించారు.

గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లతో కలిసి ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయివు అని, గోదావరి జలాల విషయంలో ఇది చాలా కీలకమన్నారు. చాలా వ్యూహాత్మక ప్రాంతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించారని వివరించారు. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుల మధ్య చాలా తేడా ఉందన్న రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ నిపుణులు సూచించిన చోటనే ఎల్లంపల్లిని నిర్మించారని, నిపుణులు కట్టిన ప్రాజెక్టు కనుకే దశాబ్దాల పాటు నిలబడిందన్నారు. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనలతో ముందుకు వెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.

మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని, రిపేరు చేయకుండా అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మేడారం, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారని చెప్పారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి అని, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలన్నారు. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉందని ఆయన వివరించారు. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం పలు సూచనలు చేశారు. మూడు బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోతలు క్షేమం కాదని ఎన్డీఎస్ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ)చెప్పందన్నారు. నీరు నిల్వచేశాక మొత్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని రేవంత్ వెల్లడించారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని పేర్కొన్నారు. మామ, అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకుపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తూచ్ నేనెవరికీ చెప్పలే..!

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య విబేధాలు
- చీఫ్ మోహన్ భగవత్ స్పందించారు
- బీజేపీ తరపున మా నిర్ణయాలు లేవు
- ఇదంతా ప్రతిపక్షాల ప్రకారం
- కేంద్రంతో విబేధాలు లేవని స్పష్టం
- కేంద్రం, రాష్ట్రాలతో మంచి సమన్వయం
- సంఘ్ ఎలా చెబితే అలా నడుచుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. "కేంద్రం, రాష్ట్రాలతో మాకు మంచి సమన్వయం ఉంది.. అంతర్గత వైరుధ్యాలను పరిష్కరించే వ్యవస్థలు ఉన్నాయి... ఏ విధంగానూ గొడవ లేదు... ప్రతి ప్రభుత్వంతో మాకు మంచి సమన్వయం ఉంది' అని మోహన్ భగవత్ వెల్లడించారు. అంతేకాదు, 75 ఏళ్లకు తప్పుకోవాలని నేను ఎవరికీ చెప్పలేదని వ్యాఖ్యానించారు. తాను కూడా 75 ఏళ్లకు తప్పుకుంటానని అనలేదని, సంఘ్ ఎలా చెబితే అలా నడుచుకుంటానని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకల్లో ఈ వ్యాఖ్యలు చేశారు.

బీజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ నడిపిస్తుందనే అనేక ఆరోపణలు ఉన్నాయి. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా ద్వయం అనేక అంశాల్లో సంఘ్‌తో విబేధిస్తుందనే అభిప్రాయం కూడా ఉంది. కానీ, దీనిని భగవత్ అంగీకరించడం గమనార్హం. విబేధాలను పక్కటనబెట్టి ఒక్కటిగా సాగుతారని ఆర్ఎస్ఎస్ తన సభ్యులను విశ్వసిస్తుంది. 'పోరాటం ఉండొచ్చు కానీ ఘర్షణ ఉండదు. మనం రాజీ గురించి మాట్లాడినప్పుడు పోరాటం తీవ్రమవుతుంది' అని ఆయన అన్నారు.

'నిర్ణయం తీసుకోవడం విషయానికొస్తే ఆర్ఎస్ఎస్, బీజేపీ ఒకరినొకరు విశ్వసిస్తాయి.. అవి ఏదో ఒక సమయంలో కలుస్తాయి' అని వారికి తెలుసు అని ఆయన అన్నారు. 'వేర్వేరు అభిప్రాయాలు ఉండొచ్చు, కానీ మేము చర్చించుకుని సమిష్టి నిర్ణయం తీసుకుంటాం' అని భగవత్ వ్యాఖ్యానించారు. అయితే, బీజేపీ నిర్ణయాలు తీసుకోవడంపై కూడా ఎవరినీ ఉద్దేశించకుండానే భగవత్ సుతిమెత్తని విమర్శ చేశారు. "మనం నిర్ణయాలు తీసుకుంటుంటే, దానికి ఇంత సమయం పట్టేదా' అంటూ పరోక్షంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికను ప్రస్తావించారు. రెండేళ్ల కిందటే జేపీ నడ్డా పదవీకాలం ముగిసినా.. ఆయన వారసుడ్ని ఇంత వరకూ బీజేపీ ప్రకటించడంలో జాప్యం చేస్తుందనే అర్థం భగవత్ వ్యాఖ్యలో ధ్వనిస్తుంది.

ఆర్ఎస్ఎస్‌ను వ్యతిరేకించిన వారు తమ వైఖరిని మార్చుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని ఓ ప్రశ్నకు సమాధానంగా భగవత్ అన్నారు. "మన ప్రత్యర్థులు మనల్ని చూసే విధానంలో మార్పును మనం చూస్తున్నాం... జయప్రకాష్ నారాయణ్ నుంచి ప్రణబ్ ముఖర్జీ వరకు.. ప్రజలు మనపై తమ అభిప్రాయాలను మార్చుకున్నారు' అని ఆయన అన్నారు.

# వరద కలిపిన బంధం



వరదల కారణంగా సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను పరామర్శించి.. సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్లలో పర్యటిస్తున్నారు. సిరిసిల్ల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఆ నియోజకవర్గ ఎంపీ బండి సంజయ్ కావడం.. ఆయన కేంద్ర మంత్రిగా కూడా ఉండటంతో ఆర్మీ హెలికాప్టర్లను కూడా పిలిపించి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు.

సిరిసిల్ల నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కేటీఆర్ ఉన్నారు. ఆయన కూడా నియోజకవర్గ పరిస్థితిని పరిశీలించేందుకు సిరిసిల్ల వెళ్లారు. అక్కడ వాగులో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ల ద్వారా రక్షించారు. ఆ తర్వాత వారు వెళ్లిపోయే ముందు ఎదురెదురుగా వచ్చారు. ఇద్దరూ కలవరేమో కానీ అనుకున్నారు. కానీ.. కారుకు అటు వైపు వెళ్తున్న కేటీఆర్.. ఇటు వైపున ఉన్న బండి సంజయ్ ను ప్రత్యేకంగా వచ్చి కలశారు. కరచాలనం చేశారు. ఇద్దరూ కొన్ని మాటలు మాట్లాడుకున్నారు. బాగా కష్టపడుతున్నారని బండి సంజయ్ ను కేటీఆర్ ప్రశంసించినట్లుగా తెలుస్తోంది.

మామ్నులుగా అయితే కేటీఆర్ ప్రస్తావన వస్తేనే బండి సంజయ్ మండిపడతారు. తన తండ్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చారని కేటీఆర్ కు తన స్థాయి లేదని అంటారు. బండి సంజయ్ ను కూడా కేటీఆర్ ఎద్దేవా చేస్తారు. ఆయన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నా ఏమీ తెలియదంటారు. వీరిద్దరి మధ్య రాజకీయ శత్రుత్వం అలాంటిది. కానీ అదంతా రాజకీయమేనని తాజా కరచాలనంతో నిరూపించారు.

రాజకీయాలు గతంలోలా రాజకీయాల్లానే చూసేవారు. వ్యక్తిగతంగా వెళ్లేవారు కాదు. కానీ కొంత కాలంగా రాజకీయ ప్రత్యర్థుల్ని వ్యక్తిగత శత్రువులు చూసేలా రాజకీయాలు మారాయి. అందుకే వీరి షేక్ హ్యాండ్ వైరల్ అయింది. రాజకీయంగా ఎలా తిట్టుకున్నా.. వ్యక్తిగతంగా ఇలా ఉండటం మంచిదన్న అభిప్రాయం సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది.

# వందేళ్ల పోచారం ఉక్కు గోడ

(మొదటి పేజీ తరువాయి)

ప్రవాహించింది. మరోవైపు భారీ ఇన్‌ఫ్లో కారణంగా నీరు పక్కకు ప్రవహించడంతో.. ఆనకట్ట ప్రక్కనే ఉన్న మట్టి కట్టపై కోత ప్రారంభమైంది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. ఈ పరిణామాలతో బుధవారం రాత్రి అంతా కూడా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఏదైనా ఊహించని ప్రమాదం జరిగితే... భారీ నష్టం జరుగుతుందని, దిగువన 14 గ్రామాలు ప్రభావితం అవుతాయనే ఆందోళనలు నెలకొన్నాయి. అయితే 103 ఏళ్ల క్రితం నిర్మించిన పోచారం ప్రాజెక్టు... అంతటి వరదను సైతం తట్టుకుని సురక్షితంగా నిలబడింది.ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద వరద ఉధృతి కూడా కాస్తా శాంతించింది. అయితే భారీ వరదల తాకిడికి తట్టుకొని పోచారం ప్రాజెక్టు దృఢంగా నిలబడిందని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇది తనకు సంతోషం కలిగించిందని తెలిపారు. 103 సంవత్సరాల పురాతన పోచారం ప్రాజెక్ట్ 1,82,000 క్యూసెక్కుల భారీ వరద ప్రవాహాన్ని తట్టుకుంది సురక్షితంగా నిలబడిందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ఎంఎఫ్‌డీ 70,000 (గరిష్ట వరద) క్యూసెక్కుల కంటే ఎదుర్కొన్న వరద చాలా ఎక్కువ అని పేర్కొన్నారు. వందేళ్ల క్రితం నిజాం ప్రభుత్వం నిర్మించిన తెలంగాణ తొలి ప్రాజెక్టు పోచారం ప్రాజెక్టు అని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (ప్రస్తుతం కామారెడ్డి జిల్లా)లోఉన్న మంచిప్ప చెరువుపై నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామంలో 1917లో పోచారం ప్రాజెక్టుకు నిజాం శంకుస్థాపన చేశారని తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలు, మెదక్



జిల్లాలోని మెదక్ మండలాల నీటి అవసరాలను తీర్చేందుకు రూ.27.11 లక్షల వ్యయంతో 2.423 టీఎంసీల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టులు నిర్మించారని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం 1922లో పూర్తయిందని చెప్పారు.

గత 103 ఏళ్లుగా నిజామాబాద్, మెదక్ జిల్లాల ప్రజల సాగు, తాగునీటి అవసరాలను పోచారం ప్రాజెక్టు తీరుస్తుందని తెలిపర్నా. నిజాం ప్రభుత్వం సున్నపురాయితో నిర్మించిన ఈ ప్రాజెక్టు పొడవు 1.7 కిలోమీటర్లు కాగా... మంచిప్ప వాగుపై 21 అడుగుల ఎత్తైన కట్ట, దాని చుట్టూ 58 కిలోమీటర్ల పొడవైన కాలువలు తవ్వారు, ఈ ప్రాజెక్టు కు 73 డిస్ట్రిబ్యూటరీలు ఉన్నాయని వివరించారు.

ఈ ప్రాజెక్టు కింద రైతులు 10,500 ఎకరాలు సాగు చేసుకుంటున్నారని... గతంలో 2.423 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టును నిర్మించగా... పూడిక కారణంగా ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 1.82 టీఎంసీలకు పడిపోయిందన్నారు. ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీలను ఏ, బీ జోన్లుగా... 1 నుంచి 48 డిస్ట్రిబ్యూటరీలతో కూడిన ఏ జోన్, 49 నుంచి 73 డిస్ట్రిబ్యూటరీలతో కూడిన బీ జోన్లుగా విభజించారని చెప్పారు.

# మళ్లీ సభకు వస్తారా..?

- కోదండరామ్ విషయంలో సంచలన నిర్ణయం
- మరోసారి పెద్దల సభకు పంపించనున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ప్రకటించారు
- రేవంత్ రెడ్డి ప్రకటనపై ఆసక్తికర చర్చ
- బీఆర్ఎస్ నేతలు కుట్రల పదవికి గండం
- అలీఖాన్‌ను కూడా ఎమ్మెల్సీని చేస్తారనే చర్చ
- నేతలపై సుప్రీంకోర్టు వేటు వేసింది
- దీనికి సంబంధించిన తీర్పు రాబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. మరో 15 రోజుల్లో కోదండరామ్ మరోసారి ఎమ్మెల్సీ అవుతారని ప్రకటించారు. ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే తప్పేంటని ప్రశ్నించిన సీఎం రేవంత్.. బీఆర్ఎస్ నేతలు కుట్రల కారణంగానే కోదండరామ్ ఎమ్మెల్సీ పదవి పోయిందని ఆరోపించారు. అయితే కోదండరామ్‌పై కుట్రలు పన్నిన బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లిమరి ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించారని మండిపడ్డారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ హాస్టల్ భవనాలు, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ఇక తెలంగాణలో అధికారంలోకి వచ్చాక.. ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. గవర్నర్ కోటాలో ఆయన్ను పెద్దల సభకు పంపించింది. గతేడాది ఎమ్మెల్సీగా ప్రమాణం చేసినా కోదండరామ్.. ఏడాది కూడా పూర్తి కాకముందే తన పదవిని నుంచి వైదొలగాల్సి వచ్చింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కోదండరామ్, అలీఖాన్ ఎన్నిక చెల్లదంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో తమను ఎమ్మెల్సీలుగా పంపితే.. ఈ ప్రతిపాదనను అప్పటి గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ రిజెక్ట్ చేశారని కోర్టు మెట్లు ఎక్కారు. అయితే ఈ కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఎమ్మెల్సీ కోదండరామ్, అలీఖాన్ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. దాంతో ఎమ్మెల్సీ కోదండరామ్ మాజీ అయ్యారు.. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మరోసారి పెద్దల సభకు ప్రొఫెసర్‌ను పంపిస్తామని ప్రకటించారు..

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. త్వరలోనే కోదండరామ్ ఒక్కరినే పెద్దల సభకు పంపిస్తారా.. ఆయనతో పాటు.. మరో నేత అలీఖాన్‌ను కూడా ఎమ్మెల్సీని చేస్తారా అనే చర్చ జరుగుతోంది. ఈ ఇద్దరు నేతలపై సుప్రీంకోర్టు వేటు వేసింది. త్వరలోనే దీనికి సంబంధించిన తీర్పు రాబోతోంది. ఆ తీర్పులో మళ్లీ ఎన్నిక పెట్టాలంటూ కోర్టు చెప్పే అవకాశాలే ఎక్కువ. దాంతో తిరిగి ఎన్నిక జరిగితే.. ఇద్దరిలో ఒకరైన కోదండరామ్‌ను పెద్దల సభకు తిరిగి ఎన్నిక అవుతారు.. కానీ కోదండరామ్ మాత్రం.. సీఎం రేవంత్ రెడ్డి ఆఫర్‌ను స్వీకరించకపోవచ్చనే చర్చ సైతం లేకపోలేదు.. ఎమ్మెల్సీ పదవి నుంచి తనను తప్పించడాన్ని ఆయన అవమానంగా ఫీల్ అవుతున్నారని చెబుతున్నారు. అందుకే ఎమ్మెల్సీ పదవిపై ఆసక్తి చూపడం లేదని అంటున్నారు.

ఇదిలా ఉంటే.. మరో నేత అమీర్ అలీఖాన్ కు ఈసారి పెద్దల సభకు పంపకపోవచ్చని అంటున్నారు. ఆయన స్థానంలో మరో సీనియర్ కాంగ్రెస్ నేతకు అవకాశం కల్పించవచ్చని అంటున్నారు. ఇప్పటికే మైనారిటీ వర్గానికి చెందిన షబ్బీర్ అలీ, ఫయిమ్ ఖురేషీ, ఫిరోజ్ ఖాన్ లాంటి లీడర్లు ఎమ్మెల్సీ పదవి కోసం లాబీయింగ్ చేస్తున్నారని సమాచారం. ఒకవేళ అమీర్ అలీఖాన్‌కు పెద్దల సభకు పంపకపోతే మాత్రం ఈ ముగ్గురిలో ఎవరో ఒక్కరికి ఎమ్మెల్సీగా చోటు దక్కే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్‌లో మరోసారి టికెట్ ఆశిస్తున్న అజారుద్దీన్‌కు టికెట్ దక్కని పక్షంలో ఆయన పేరును సైతం పరిశీలించే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తంమీద ఎమ్మెల్సీ పదవుల పంపకం అధికార పార్టీలో నేతలను ఉరుకులు పరుగులు పెట్టిస్తుందనే చర్చ జరుగుతోంది.



# నీట మునిగిన కరీంనగర్, మెదక్ జిల్లాలు

- కరీంనగర్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు
- ఎక్కడ చూసిన వరద నీరు కనిపిస్తోంది
- మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం
- హెచ్చరికలు జారీ చేసిన అధికారులు
- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్
- విద్యా సంస్థలకు హాలిడే ప్రకటించారు
- సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు

(మొదటి పేజీ తరువాయి)

సూచిస్తున్నారు.

వినాయక చవితి ఆనందం కామారెడ్డి జిల్లాలో లేకుండా చేశాడు వరుణుడు. మంగళవారం సాయంత్ర నుంచి ఎడతెరిపిలేకుండా వాన కురుస్తోంది. ఈ కుండపోత కారణంగా చాలా ప్రాంతాలు నీట మునిగాయి.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కామారెడ్డి పట్టణంలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది. కనుచూపు మేరలో కూడా రహదారులు కనిపించడం లేదు. యావత్ పట్టణం పెద్ద చెరువును తలపిస్తోంది. చెరువులో భవనాలు కట్టినట్టు ఉంది. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రహదారులు తెగిపోయాయి. భారీగా ప్రవహిస్తున్న వరదల కారణంగా వచ్చిన నీళ్లు రహదారులను మింగేశాయి. అప్రమత్తమైన అధికారులు రాకపోకలను ఆపేశారు. ఎక్కడి వారు అక్కడే ఉండాలని ప్రయాణాలను పెట్టుకోవద్దని సూచిస్తున్నారు. బస్‌లు, ఇతర వాహనాలు ప్రమాదకర ప్రాంతాల మీదుగా వెళ్లేందుకు అనుమతి ఇవ్వడం లేదు. ఆయా ప్రాంతాల్లో పోలీసులు మోహరించారు.

రోడ్డు రవాణా వ్యవస్థే కాకుండా రైలు రవాణా వ్యవస్థ కూడా స్తంభించి పోయంది. భారీ వర్షాలు కారణంగా రైలు ట్రాక్‌లపై భారీగా వరద నీరు చేరింది. దారి కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా రైళ్లు రద్దు చేశారు. కామారెడ్డి మీదుగా వెళ్లే రెండు రైళ్లు రద్దు చేసిన అధికారులు మరికొన్నింటిని దారి మళ్లించారు. కాచిగూడ–మెదక్, నిజామాబాద్–తిరుపతి వెళ్లే రైళ్లను రద్దు చేస్తున్నట్టు బులెటిన్ విడుదల చేశారు.

కశ్మీర్– కన్యాకుమారి రహదారి NH44పై భారీగా వరద నీరు నిలిచిపోయింది. దీంతో రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే వారంతా అక్కడి వారు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. నార్సింగి వద్ద హైవేపై భారీగా వరద నీరు చేరింది. దీంతో నేషనల్ హైవే చెరువును తలపిస్తోంది. వాహనాలు వరదలో కొట్టుకుపోయే అవకాశం ఉండటంతో పోలీసులు వాహనాలను సురక్షిత ప్రాంతంలో నిలిపేశారు.

మెదక్ జిల్లాలో వరదల్లో 12 మంది చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి అధికారులతో మాట్లాడి హెలికాప్టర్ పంపించాలని కోరారు. వాతావరణం అనుకూలిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు వివరించారు. ఇప్పటికే కామారెడ్డి DRF బృందాలు మెదక్ చేరుకున్నాయి. హావేలిఘనపూర్ (మం) రాజీపేట తండా వద్ద వాగులో ఆటోలో వెళ్లి 8 మంది చిక్కుకున్నారు. ఆటో కొట్టుకుపోయింది. ప్రాణాలతో బయటపడి ప్రయాణికులు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. హావేలి ఘనపూర్ (మం) నాగపూర్ వద్ద వాగులో కారు కొట్టుకుపోయింది. చెట్టుని పట్టుకుని నలుగురు వ్యక్తులు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.

కుండపోతగా కరుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లా ఆర్గొండలో ఎక్కువ వర్షపాతం నమోదు అయింది. మెదక్ జిల్లాలో నాగాపూర్‌లో అత్యధికంగా వర్షపాతం నమోదు అయ్యింది. భారీ వర్షాలు కారణంగా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు. ఎక్కడికక్కడ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
29.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# అమరవీరులకు సిపిఐ నేతల నివాళి

**రాజేంద్రనగర్, విశాలభారతి:** బషీర్ బాగ్ లో పెంచిన విద్యుత్చార్జీల ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ 28-ఆగస్టు 2000 నాడు నిరసన కార్యక్రమంలో వీర మరణం పొందిన విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి తదితరులను స్మరిస్తూ మణికొండ మున్సిపాలిటీలో గురువారం సిపిఐ నేతలు సంతాపం తెలిపారు. ఎస్ మల్లేష్ సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి, మండల కార్యవర్గ సభ్యులు ఎం శంకరయ్య, ఎం బాబురావు, డి శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, నాయక్, శీను, శంకర్, వెంకన్న కార్యకర్తలు పాల్గొన్నారు.





# నోటీసులకు నోట్లు!

- కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియాలో అడ్డగోలుగా నిర్మాణాలు
- నిబంధనలపై నీళ్లు చల్లుతున్న 'ఐల' అధికారులు
- అక్రమార్కులకు వత్తాసు
- నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి భారీగా వసూళ్లపర్వం
- దర్జాగా సెటిల్మెంట్లు
- అడిగే నాథుడు కరువు

**రాజేంద్రనగర్, విశాల భారతి:** సర్కిల్ పరిధిలోని కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియా ఐల( ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) అధికారులకు కల్పవృక్షంగా మారింది. భారీగా డబ్బులు దండుకుంటున్నా అడిగే నాథుడు కరువయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నా సంబంధిత శాఖ ఐల అధికారులకు చీమకుట్టినట్లు కూడా కావడం లేదు. కాటేదాన్ పారిశ్రామిక వాడలో నిబంధనల ప్రకారం ఎలాంటి రెసిడెన్షియల్ నిర్మాణాలు చేపట్టొద్దు. కానీ కొందరు నిబంధనలకు పాతర వేసి అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయంలో ఐల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కాని ఐల అధికారులు అలా చేయడం లేదు. అక్రమార్కులతో కుమ్మక్కు అవుతున్నారు . అందిన కాడికి దోచుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్న కూడా తమకేమీ పట్టనట్లు అడ్డగోలుగా వ్యవహారించడం వలు అనుమానాలకు తావిస్తోంది. కాటేదాన్ పారిశ్రామిక వాడలో వందనాలకు విరుద్ధంగా కొందరు అక్రమార్కులు అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ వ్యవహారంపై మీడియాలో కథనాలు రావడంతో ఐల అధికారులు నిర్మాణాల యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చారు. ఆ తర్వాత నిర్మాణదారుల నుంచి లక్షల్లో డబ్బులు దండుకొని కామ్ గా సైలెంట్ అయిపోయారు. ఈ వ్యవహారంపై 'ఐల' అధికారులపై ఆగ్రహం వ్యక్తం అవుతుంది. అయినా అధికారులు అడ్డగోలుగా వ్యవహరించడం సరికాదని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమార్కులతో కుమ్మకు అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కుల నుంచి లక్షల్లో డబ్బులు దండుకొని నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నిర్మాణాలు జరగడం ఏంటని మండిపడుతున్నారు.

# ధర్నాను జయప్రదం చేయండి



**చౌటుప్పల్, విశాలభారతి:** మండల వ్యాప్తంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సెప్టెంబర్ 1 న చౌటుప్పల మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం చౌటుప్పల మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య గారి అధ్యక్షున జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పాలకపక్షం లేకపోవడం వల్ల అనేక సమస్యలు పేరుకపోయాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్లు,విద్యుత్తు, మురికి కాలువలు లాంటి సమస్యలు గ్రామాలలో పెద్ద ఎత్తున తిష్ట వేశాయని మొన్న పడిన వర్షాలకు రోడ్లకు గుంతలు ఏర్పడ్డాయని మండలంలో ఉన్న విషపూరితమైన కెమికల్ కంపెనీలతో వచ్చేవిష కాలుష్యంతో ఊపిరితిత్తులు గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు కాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులతో అనేక రకంగా ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించమంటే అప్పులు చేసి ఎంతకాలం పనులు చేపించాలని ఆవేదన పడుతున్నారని అన్నారు.గ్రామాల ఇంన్చార్జి అధికారులు పేరుకు తప్ప వారు గ్రామాలను సందర్శించే పరిస్థితి లేదని విమర్శించారు. మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చారని ఒకటి రెండు తప్ప ఏ ఒక్కటి సరిగ్గా అమలు జరపలేదని అన్నారు.గ్రామాలలో పెన్షన్స్, అందరికీ ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయతర కుటుంబాలకు 12,500 రూపాయలు,దళితులకు అంబేద్కర్ పథకం,గ్యాస్ సబ్సిడీ,మహిళలకు 2500 వందల ఆర్థిక సహకారం లాంటివి అమలు వేయడం లేదని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక వెూవాన్,చింతల నుదర్శన్,బోయం యాదయ్య,మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్,చెరుకు లక్ష్మమ్మ,వల్లె మధు కృష్ణ,ఆదిమూలం నందీశ్వర్,జక్కిడి దేవేందర్ రెడ్డి,కొండే శ్రీశైలం,బోదాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఆర్మూర్, విశాలభారతి:** గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతెనే బయటకు రావాలని కోరారు. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. శిథిలావస్థ లో ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉంటూ, గ్రామాలలోని అధికారులు ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలలో ఉండాలని అన్నారు. అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారని తెలిపారు.

# కుంట్లూరు గ్రామంలో అగ్ని ప్రమాదం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఖడక్ చాయ్ హెూటల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగటంతో పక్కనే నిద్రిస్తున్న హెూటల్ సిబ్బంది తేరుకొని హయత్ నగర్ అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఎగిసి పెడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో హెూటల్లో ఉన్న విలువైన సామాగ్రి,ఫర్నిచర్, సీసీ కెమెరాలు అన్ని మంటల్లో కాలి బూడిద అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.షాక్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.






# ఘనంగా విగ్నేషుని పూజా కార్యక్రమం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ టెంపుల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామికి గురువారం 2వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని దీవెనలు మీడియా మిత్రులలు మరియు చౌటుప్పల్ మండల ప్రజల పైన ఎల్లవేళలా వారిపై ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాని తెలిపారు. ఈ సందర్భంగా ది ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు వారికి శాలువాల కప్పి ఘనంగా సన్మానించారు.



# టీజీఎస్ పీడీసీఎల్ సీఎండీని కలిసిన బోడుప్పల్ మాజీ మేయర్

**బోడుప్పల్, విశాలభారతి:** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో విద్యుత్ స్తంభాల మార్పు అంశంపై చర్యలు తీసుకోవాలని TGS PDCL సీఎండీ ముషార్రఫ్ అలీని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మింట్ కాంపౌండ్‌లోని కార్యాలయంలో కలసి విజ్ఞప్తి చేశారు. సీఎండీ ముషార్రఫ్ అలీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట స్తంభాల పునర్వ్యవస్థీకరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ చర్యల ద్వారా రాబోయే రోజుల్లో బోడుప్పల్ నివాసులకు ప్రయాణ సౌకర్యం పెరగడం, ట్రాఫిక్ సమస్యలు తగ్గడం జరుగుతుందని మాజీ మేయర్ అజయ్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎండీని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఘనంగా వినాయక పూజలు

**సికింద్రాబాద్, విశాలభారతి:** మధురానగర్ కాలనీ లోని బీజేపీ ఆఫీస్ లో మేకల కీర్తిహర్షకిరణ్ గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,నిరాటంకంగా సకల శుభాలు కలిగించాలని వేడుకున్నారు. పూజలో కంటెస్ట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి సుజాత దంపతులు, హన్మంత్ ముదిరాజ్,రాజు సాగర్, సత్యనారాయణ,అర్వింద్,శ్యామ్, రాజకుమార్ ,వనమాల శ్రీనివాస్,భిక్షాపతి,కుమార్, క్రాంతి, రాజు ,నాగరాణి,యాదమ్మ, మమత,ప్రమీల, సౌజన్య, విజయ తదితరులు పాల్గొన్నారు.



# వినాయకున్ని దర్శించుకున్న ఉప్పల దంపతులు

**ఎల్బీనగర్, విశాలభారతి:** గాయత్రిపురం కాలనీ కొత్త పేట లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి,సాయి బాబా దేవాలయాని దేవాలయ సలహాదారుడు ఏఆర్ గుప్త ఆహ్వానం మేరకు జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఉప్పల స్వప్న,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పురం రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ బాల రాజు, జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, కోశాధికారి సోమ అనంత రాములు కాలని వాసులు పాల్గొన్నారు.



# ప్రతేక పూజలో పాల్గొన్న దండెం రాం రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలోని నవ భారత్ యూత్, కింగ్స్ యూత్ గణనాథులను దర్శించుకొని వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గణనాధునికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం మాధవి రాంరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలను చేశారు, రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు,ఈ పూజ కార్యక్రమంలో గోషికా గిరీష్, ఠాకూర్ మహదేవ్ సింగ్, రాయబండి చంద్రశేఖర్ చారి, లింగోజీ విజయ్ కుమార్ చారి, రాయబండి చక్రపాణి, మర్యాల బాలరాజు, ఠాకూర్ కరణ్ సింగ్ , ముత్తడి మల్లారెడ్డి, ముదిగొండ లక్ష్మణ్, సిమ్లా జంగారెడ్డి, సిమ్లా అంజిరెడ్డి, సురకంటి రాజశేఖర్ రెడ్డి , గోషికా శేఖర్, రాయబండి సుదర్శన్ చారి, సిమ్లా బాలమణి, రాయబండి వెంకయ్య చారి, ఎరుకలి ప్రవీణ్ గౌడ్, రాయబండి బ్రహ్మ చారి, బుర్ర శంకర్ గౌడ్, గంజి శివ కుమార్, తదితర సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
29.08.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com



## అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ లోని వినాయక నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆ మహా గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పీర్జాదీగూడలో ఫస్ట్ లెర్న్ అకాడమీ ప్రారంభం



**పీర్జాదీగూడ, విశాల భారతి:** హైదరాబాద్ లోని అతిపెద్ద ట్యూషన్ బ్రాండ్ ఫస్ట్ లెర్న్ అకాడమీ ఇప్పుడు పీర్జాదీగూడలో ప్రారంభమైంది. ఇందిరానగర్ కాలనీలోని సాయినగర్ సంస్కార్.. ది లైఫ్ స్కూల్ సౌజన్యంతో ..ఆ పాఠశాల ప్రాంగణంలో గురువారం దీనిని లాంఛనంగా ప్రారంభించారు.

ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉన్న లెర్నింగ్ గ్యాప్స్‌ను పరిష్కరించడానికి ఆర్ సి ఆర్ అనే వినూత్న బోధన పద్ధతి ద్వారా ప్రతి విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి సారించేలా ఫస్ట్ లెర్న్ అకాడమీ తరగతులు నిర్వహిస్తుంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు అత్యంత సురక్షిత వాతావరణంలో ఫస్ట్ లెర్న్ అకాడమీ ట్యూషన్ తరగతులు నిర్వహిస్తుంది. ప్రతిరోజు విద్యార్థులకు ఏం నేర్పించింది, విద్యార్థులు ఎంతవ రకు నేర్చుకోగలిగారో తల్లిదండ్రులకు ప్రత్యేక యాప్ ద్వారా ఫీడ్ బ్యాక్ అందుతుంది. తల్లిదండ్రులు కూడా తమ ఫీడ్ బ్యాక్ ను ఎప్పటిక ప్పుడు ఈ యాప్ ద్వారా టీచర్లకు పంపించవచ్చు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లెర్న్ అకాడమీ సీఈవో ఉదయ్ కొండ్లె, చీఫ్ మెంటార్ తిలక్, జనరల్ మేనేజర్ రూబీ, సంస్కార్ ది లైఫ్ స్కూల్స్ గ్రూప్ ప్రెసిడెంట అరుణా సింగ్, సంస్కార్ స్కూల్ పీర్జాదీగూడ క్యాంపస్ కో-ఆర్డినేటర్, ఇన్చార్జి వై ఎస్ ఆర్ రాజేశ్వరి, ఫస్ట్ లెర్న్ అకాడమీ పీర్జాదీ గూడ ఫ్రాంచైజీ అధిపతి రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలను రక్షించాలి



**ఆర్మూర్, విశాల భారతి:** నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించాలని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిజామాబాద్ జిల్లాలో 44 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైందని, ఇది చాలా ఆందోళన కలిగించే విషయం అని ఆయన అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజంపేటలోని గిరిజనులు, నిజాంసాగర్‌లోని బొగ్గు గుడిసె లో కూలీలు వరదల్లో చిక్కుకున్నారని తెలిపారు. వారిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే హెలికాప్టర్‌ను పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని గూండ్లచెరువు, కుద్వాన్‌పూర్ చెరువులు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వంతెనలు కూడా తెగిపోయాయని జీవన్ రెడ్డి తెలిపారు. ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు, చెరువులు, ప్రాజెక్టుల వద్దకు వెళ్లవద్దని ఆయన సూచించారు. కామారెడ్డి సమీపంలో బుధవారం నాడు 12 గంటల పాటు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. ఇందల్వాయి రోడ్డుతో పాటు నాగ్‌పూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై కూడా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.

హైడ్రాను అభినందించిన

## హైకోర్టు



**హైదరాబాద్, విశాలభారతి :** పర్యావరణహితమైన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న హైడ్రాను హైకోర్టు గురువారం అభినందించింది. రహదారులపై రాకపోకలకు ఆటంకంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించే విషయంలో హైడ్రా అవసరముందంటూ జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం వ్యాఖ్యానించింది. రోడ్డు ఆక్రమణపై రాంనగర్ మణెమ్మ వీధి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గతంలో జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసింది. జీహెచ్ఎంసీ ..హైడ్రా సహకారాన్ని కోరడంతో జమిస్తాన్‌పూర్ రాంనగర్ క్రాస్‌రోడ్ వద్ద రోడ్డును ఆక్రమించి నిర్మించిన వాణిజ్య సముదాయాన్ని తొలగించింది.

దీంతో రాంనగర్ ప్రధాన రహదారికి వెళ్లేందుకు ఆటంకం తొలిగిపోయింది. దీనిపై ఆ వాణిజ్య సముదాయం నిర్మాణదారు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగానే రహదారులపై ఆక్రమణలు తొలగించే విషయంలో హైడ్రా సేవలు అవసరమని ధర్మాసనం పేర్కొంది. ప్రజాప్రయోజనాలకు లోబడే ప్రైవేటు ప్రయోజనాలు ఉండాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**కీసర,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా పిఆర్టియు టీఎస్ పక్షాన కీసర మండల కేంద్రంలో గురువారం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అమరవీరుల స్ఫూర్తితో సి పి ఎస్ అనే మహమ్మారిని అంతం చేయించడానికి జిల్లాలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయ మిత్రులందరికీ సిపిఎస్ మరియు ఓపిఎస్ అనే తేడా లేకుండా పెద్ద సంఖ్యలో నల్ల దుస్తులతో పాల్గొనాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఇచ్చిన పిలుపు అందుకొని పెద్ద సంఖ్యలో ఇందిరాపార్కులో సెప్టెంబర్ ఒకటిన ధర్నా విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు తమ మేనిఫెస్టోలో సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని అప్పట్లో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిరు అని గుర్తుచేశారు. అదే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఆ దిశగా అడుగులు పడకపోవడంతో సిపిఎస్ ఉద్యోగుల జీవితాలు ఈ కొత్త పెన్షన్ విధానం వల్ల చిత్రమవుతున్నాయని వారి జీవితాలు బాగుపడాలంటే పాత పెన్షన్ విధానం ఒక్కటే మార్గమని అన్నారు. అందుకోసం రాష్ట్రంలో ఉన్న వేలాది ఉపాధ్యాయులు ధర్నా చౌక్ ను దద్దరిల్ల చేయడానికి బారుగా తరలిరావాలి అని కోరారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు అన్ని జిల్లా కేంద్రాలలో ఉన్నటువంటి అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సమాయత్తం చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు స్థానిక జడ్పీహెచ్ఎస్ కీసర హెడ్మాస్టర్ రామ్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, గురు రావు, బిక్షపతి, రాజేష్, జిల్లా బాధ్యులు పాండురంగ విట్టల్, జనార్దన్, వెంకటరెడ్డి , మహిళా బాధ్యులు జ్యోత్స్న, సుశీలత, మండల బాధ్యులు సుధాకర్, ముత్యంస్వామి, అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, రవిచంద్రశేఖర్, రామచంద్రయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాలు జలమయం





**ఆర్మూర్,విశాలభారతి:** నిజామాబాద్ జిల్లాలో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆర్మూర్ పట్టణంలోని సంతోష్ నగర్, సిక్కుల కాలనీలో వర్షపు నీరు ఇండ్లలోకి చేరింది. లోతట్టు ప్రాంత సమస్యలను స్థానిక కార్పొరేటర్ ఖందేష్ సంగీత పరిశీలించారు. కాలనీలోని సమస్యలను మున్సిపల్ కమిషనర్ రాజుకు విన్నవించారు. కమల నెహ్రూ కాలనిలో బండరాయి జారి పడడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఆర్మూర్ పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. ఆర్మూర్ నియోజకవర్గంలో భారీ వర్షానికి చెరువులు నిండుకుండ ను తలపిస్తున్నాయి. చెరువులు అలుగులు పారుతున్నాయి. వరద నీరుకు పంట పొలాలు మునిగా యి కొన్ని చోట్ల ఇసుక మేటలు వేసింది. భారీ వర్షానికి నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇబ్బందులు ఉన్నవారికి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని మరియు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. రికార్డు స్థాయిలో వర్షాలు కురవడంతో ప్రజలు భయాందోళనకు లోనయ్యారు. భారీ వర్షాల కారణంగా ఏదైనా ఇబ్బందులకు గురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఆర్మూర్ సిఐ సత్యనారాయణ గౌడ్ ప్రజలను కోరారు. ఇండ్లలోని సురక్షితంగా ఉంటూ యువత చిన్నారులు చెరువుల వద్దకు వెళ్లవద్దని కోరారు. అత్యవసర పరిస్థితులలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు.



చైతన్య యూత్ ఆధ్వర్యంలో

## గణపతి పూజ

**చిట్యాల, విశాలభారతి:** మండల కేంద్రంలోని పిట్టంపల్లి గ్రామంలో శ్రీ చైతన్య ఆధ్వర్యంలో శ్రీ గణపతి పూజ వేడుకను హిందూ సాంప్రదాయపద్ధంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైతన్య కమిటీ సభ్యులు మరియు శ్రీ గణపతి భక్త బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు జక్కల శ్రీనివాస్ యాదవ్, బండారు లింగారెడ్డి,బండారు ప్రభాకర్ రెడ్డి,నాగార్జున జానీ, సింగిరెడ్డి శివా రెడ్డి,బాతరాజు సుక్కులు,బండారు భరత్ రెడ్డి,తుమ్మల నాగరాజు రెడ్డి, బండారు జానా రెడ్డి, సింగిరెడ్డి యాది రెడ్డి మరియు చిన్నారులు పాల్గొన్నారు.



## లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సుదర్శన హోమం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** శ్రీశ్రీశ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో( గౌరెల్లి గుట్ట) స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం ఎనిమిది గంటల సమయంలో లక్ష్మీ నరసింహ స్వామి వారికి అభిషేకం సుదర్శన హోమం కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరు రాజు తెలిపారు, ఇట్టి కార్యక్రమానికి సమస్త గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు అన్ని పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా సంఘ నాయకురాలు యువజన సంఘాల నాయకులు యువకులు ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విచ్చేసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నీడూరు రాజు,గ్యార దివ్యదాస్, చిట్టి గారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొలువుదీరిన డొంకేశ్వర్ సత్య గణపతి

**ఆర్మూర్, విశాలభారతి:** డొంకేశ్వర్ మండల కేంద్రంలో సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో సత్య గంగవ్వ మండపంలో సత్య గణపతి కొలువుదీరింది. ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సత్య ( కర్ర)గణపతిని 2018లో గ్రామస్తులు డబ్బులు జమ చేసి నిర్మల్ జిల్లా సిద్ధాపూర్ గ్రామంలోని జ్ఞానేశ్వర్ అనే కళాకారుడుతో దీనిని తయారు చేయించామని గ్రామస్తులు తెలిపారు. ప్రతి సంవత్సరం నిమజ్జనం చేయకుండా రామాలయంలో ప్రత్యేక గదిలో భద్రపరుస్తారు. సత్య గణపతిని ప్రతిష్టించక ముందు గంగ జలం తో శుద్ధిచేసి ఊరేగింపు మండపం లోకి తీసుకువస్తారు. సత్యగణపతిని ఆదిలాబాద్, మహారాష్ట్ర, నిజామాబాద్ జిల్లాలకు చెందిన భక్తులు దర్శించుకోవడానికి వస్తుంటారు. సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తారు.



## ఘనంగా కార్పొరేటర్ కళ్లెం జన్మదిన వేడుకలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, బిజెపి శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. హయత్ నగర్ డివిజన్ ప్రజానాయకులు, హయత్ నగర్ డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్వయంగా తానే దగ్గరుండి సమస్యలను పరిష్కరించే నాయకులు కళ్లెం నవ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు, వారి అభిమానులు, కాలనీవాసులు భాణాసంచా కాల్చి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, జీవన్ అన్న మిత్ర బృందం సభ్యులు, అభిమానులు , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## గణపతి సేవలో తరించాలి

**విశాలభాలతి, కుషాయిగూడ:** ప్రతి ఒక్కరూ ఆ గణనాథుని సేవలో తరించాలని కుషాయిగూడ, నాగార్జున నగర్ కాలనీ వానరసేన యూత్స్ నిర్వాహకులు అన్నారు. ఎన్ఎన్ సి కాలనీ రోడ్ నెంబర్ 5 లో భారీ బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని, అందుకు కాలనీలోని పెద్దలు, యువకులు అందరూ కలిసి కట్టుగా నిర్వహించడం ఆ గణనాథుని కృపవల్లే అన్నారు. ఈ కార్యక్రమంలో వానరసేన యూత్స్ నిర్వాహకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## నిమర్జనం సమయంలో క్యూ పద్ధతి పాటించాలి

**కీసర,విశాలభారతి:** గురువారం అహ్మద్ గుడిలోని కొత్త చెరువు వద్ద గణేష్ నిమర్జనం ఏర్పాట్లను పరిశీలించిన మల్కాజిగిరి డీసీపీ పద్మజ రాణి,కుషాయిగూడ ఎసిపి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా డీసీపీ పద్మజ రాణి మాట్లాడుతూ చెరువుల వద్ద గణేష్ నిమార్జనాలు చేసే సమయంలో భక్తులు ప్రత్తి ఒక్కరు పోలీసులకు సహకరించాలి అని సూచించారు. ఒక్కరి తర్వాత ఒక్కరు క్యూ పద్ధతి పాటించి గణేష్ నిమర్జనలు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర సి ఐ ఆంజనేయులు,ఎస్ ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.